ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

సెప్టెంబర్ 2013
₹10





ఆధ్యాత్మిక అమృతవాహిని

# శ్రీ రామకృష్ణ ప్రభ

సంపుటం: 70 సంచిక: 9 సెప్టెంబర్ 2013

**చిదానంద సాంద్రాయ శాంతాయ తుభ్యం**
**నమో విశ్వకర్త్రే చ హర్త్రే చ తుభ్యమ్**
**నమోఽనన్త లీలాయ కైవల్యభాసే**
**నమో విశ్వబీజ! ప్రసీదేశ సూనో!**

విశ్వానికి బీజం, కర్త, పిత, హర్తవై,
విశ్వంలోని అనంత లీలలకు ఏకైక శాంతప్రభా కందమై,
సత్యజ్ఞానానంద ఘన మూర్తివైన శివపుత్రా
నీకు నమస్కారాలు. – *గణేశ భుజంగ ప్రయాత స్తోత్రమ్*

## స్మృతిపథంలో స్ఫూర్తిప్రదాత

స్వామి వివేకానంద పేరు తెలియని వారెవరూ ఉండరు. 19వ శతాబ్దంలో భౌతికశాస్త్ర విజ్ఞానం అపరిమితంగా పురోగమించింది. అలాంటి పరిస్థితుల్లో భారతదేశంలో వేల సంవత్సరాలుగా ప్రచారంలో ఉన్న ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని పాశ్చాత్య విద్యావేత్తల ముందు ప్రవచించడం, వారి మన్ననలు, ప్రశంసలు పొందడం, వాటితో పాటు తాత్త్విక జ్ఞానానికి పుట్టినిల్లయిన భారతదేశం పట్ల వారి సానుభూతిని సంపాదించడం కేవలం ఒక మానవాతీత శక్తికే సాధ్యం. ఆంగ్ల విద్యావ్యాప్తితో భౌతిక విజ్ఞానం ఎల్లలు లేకుండా విస్తరించిన నేపథ్యంలో ఆ శక్తిని ఎదుర్కొని, దాని దిశను మార్చడానికి అద్భుత సాహసం, అసమాన ప్రతిభ అత్యావశ్యకం. అలాంటి పాశ్చాత్యుల భౌతిక శాస్త్ర విజ్ఞానానికి సవాలుగా హిందూమత పతాకాన్ని నలుదిశలా ఎగురవేసి, దానికి ఉన్నత స్థాయిని అందించింది స్వామి వివేకానంద మాత్రమే!

దాదాపు 12 శతాబ్దాలకు పూర్వం శంకరాచార్యులు మన మత ఔన్నత్యం, పవిత్రతల గురించి ప్రవచిస్తూ, మన మతమే మన సంపద అనీ, అది మనకు అండగా నిలుస్తుందంటూ ప్రతి హిందువూ తన మతాన్ని గురించి ప్రచారం చేయవలసిన అవసరం ఉందనీ ప్రబోధించారు. దాన్ని వివేకానంద ఆచరణలో పెట్టి చూపించారు. ఆదిశంకరాచార్యతో సరిపోల్చదగిన వ్యక్తి స్వామీజీ. ❖ – *బాలగంగాధర తిలక్*





# శ్రీరామకృష్ణ ప్రభ శాశ్వత నిధి





ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పంచి పెట్టేందుకు 'శ్రీరామకృష్ణ ప్రభ' కృషి చేస్తోంది. నిధుల కొరత లేకుండా ఈ జ్ఞానయజ్ఞం నిరంతరాయంగా సాగేందుకు 'శ్రీ రామకృష్ణ ప్రభ శాశ్వతనిధి'కి ధన దానం చేసి ప్రోత్సహించాల్సిందిగా కోరుతున్నాం. దాతల పేర్లు పత్రికలో ప్రచురిస్తాం.

**మహారాజ పోషకులు**...... రూ. 10,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
**రాజ పోషకులు**............ రూ. 5,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.
**పోషకులు**................. రూ. 1,000/-, అంతకన్నా ఎక్కువ విరాళం ఇచ్చేవారు.

| | దాతపేరు చిరునామా | రూ. |
|---|---|---|
| మహారాజ పోషకులు | : శ్రీ బండారు హరిప్రసాద్, కొత్తపేట, హైదరాబాద్ (కీ॥శే॥ బండారు రెడ్డప్ప, నాగరత్నమ్మగార్ల జ్ఞాపకార్థం) | 11,111 |
| మహారాజ పోషకులు | : శ్రీ ఎమ్. రాజశేఖర శాస్త్రి & శ్రీమతి విజయలక్ష్మి శాస్త్రి, నిజాంపేట, హైదరాబాద్-500 090 | 10,116 |
| మహారాజ పోషకులు | : శ్రీమతి లక్ష్మిచంద్ర, జూబ్లీహిల్స్, హైదరాబాద్ (కీ॥శే॥ చంద్ర జయరావు,సత్యనారాయణగార్ల జ్ఞాపకార్థం) | 10,011 |
| మహారాజ పోషకులు | : శ్రీ ఎస్. సత్యనారాయణ, 15166473A, 18RR E Coy, C/o 56 APO. | 10,000 |
| రాజ పోషకులు | : శ్రీమతి దాసరి కృష్ణకుమారి, టెక్కలి, శ్రీకాకుళం జిల్లా (కీ॥శే॥ దాసరి ఉదయ్‌శంకర్‌గారి జ్ఞాపకార్థం) | 5,116 |
| రాజ పోషకులు | : శ్రీమతి చల్లా లక్ష్మీనారాయణమ్మ, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029 | 5,000 |
| రాజ పోషకులు | : శ్రీమతి కాదా పద్మావతమ్మ, రాజేంద్రనగర్, మహబూబ్‌నగర్ (కీ॥శే॥ కె.కృష్ణవేణమ్మగారి జ్ఞాపకార్థం) | 5,000 |
| రాజ పోషకులు | : శ్రీమతి బి. అరుణ, ఆనంద్ నగర్, న్యూ మలక్‌పేట, హైదరాబాద్ -500 036 | 5,000 |
| రాజ పోషకులు | : శ్రీ సి. నాగభూషణ, ధర్మవరం, అనంతపురం జిల్లా - 515 671 | 5,000 |
| పోషకులు | : శ్రీ వై. శ్రీనివాసులు, 1వ పట్టణ పోలీస్ స్టేషన్, ఆదోని, కర్నూలు జిల్లా | 1,500 |
| పోషకులు | : శ్రీ ఐ. వెంకన్న, వరంగన్, జల్‌గావ్ జిల్లా, మహారాష్ట్ర (కీ॥శే॥ ఈతరాజు పాపయ్యగారి జ్ఞాపకార్థం) | 1,125 |
| పోషకులు | : శ్రీ జి. చిన్నయ్య, అక్కాయపల్లి, ఆర్.వి.నగర్, కడప | 1,116 |
| పోషకులు | : శ్రీమతి నేమాని వేంకట రత్నావతి, వానపల్లి, తూ.గో.జిల్లా (కీ॥శే॥ నేమాని సుబ్బారావుగారి జ్ఞాపకార్థం) | 1,001 |
| పోషకులు | : ఒక భక్తుడు | 1,000 |
| పోషకులు | : శ్రీ అబ్బులు చౌదరి, అంకం పాలెం, తూర్పు గోదావరి జిల్లా - 533 236 | 1,000 |
| పోషకులు | : శ్రీ ఎమ్. మౌళీశ్వర రావు, నందిగామ, కృష్ణా జిల్లా - 521 185 | 1,000 |

**ముఖచిత్రం:** 1893 సెప్టెంబర్ 11న విశ్వమత మహాసభల్లో 'అమెరికా సోదర సోదరీమణులారా!' అంటూ ప్రారంభించిన స్వామి వివేకానంద చారిత్రాత్మక ప్రసంగానికి వేదికైన అమెరికా చికాగో నగరంలోని ఆర్ట్ ఇన్‌స్టిట్యూట్ భవనం.


With Best Compliments From

ఆంధ్రాబ్యాంక్ आन्ध्रा बैंक ANDHRA BANK

(భారత ప్రభుత్వ సంస్థ)

ప్రధాన కార్యాలయము: డా॥ పట్టాభి భవన్, 5-9-11, సైఫాబాద్, హైదరాబాద్ - 500 004.

ఆంధ్రాబ్యాంకు వారు 'శ్రీరామకృష్ణ ప్రభ' మాసపత్రికను 1000 పాఠశాలలకు ఒక సంవత్సరానికి స్పాన్సర్ చేశారు.


| చందా వివరాలు | | భారతదేశంలో | విదేశాలలో |
|---|---|---|---|
| విడి ప్రతి | : | ₹ 10 | - |
| సంవత్సర చందా | : | ₹ 100 | $ 25 |
| మూడు సంవత్సరాలకు | : | ₹ 280 | $ 55 |
| ఐదు సంవత్సరాలకు | : | ₹ 450 | $ 85 |
| ఇరవై సంవత్సరాలకు | : | ₹ 1500 | $ 365 |

**గమనిక:** డిమాండ్ డ్రాఫ్ట్, మనియార్డర్లలో Ramakrishna Math, Hyderabad అని వ్రాయాలి.

**పంపవలసిన చిరునామా:**
Sri Ramakrishna Prabha, Ramakrishna Math,
Domalguda, Hyderabad - 500 029.

# లోపలి పేజీల్లో...


4 సంపాదకీయం
విఘ్నవిదూర వినాయక
తాపహరణ వివేకానంద

6 గోరుముద్ద
భారత సోదర సోదరీమణులారా!

7 తొండంతో అనుగ్రహం

8 భజ గోవిందమ్ భజ గోవిందమ్
...అవి వదులుకుంటేనే ఆత్మజ్ఞానం!

10 పిల్లలకు మనం ఏమివ్వాలి?

11 వివేకానంద సూక్తి సుధ, వివేకానంద క్విజ్

13 జగన్మోహనాకార...

14 పరిప్రశ్న

15 ఆచార వ్యవహారాలు-అంతరార్థాలు
నమస్కారం

16 విశేష రూపంలో విలువైన పాఠాలు

18 ఐదు మంత్రజాలపు మాటలు

19 ధీరవాణి
మార్గాలు వేరైనా, గమ్యం ఒక్కటే!

20 నిరంతర స్ఫూర్తి... చికాగో ప్రసంగాల దీప్తి!

22 వివేక దీప్తి
మహాత్ముల మార్గంలో
సింహసదృశులమవుదాం!

24 ... మీదే మహోన్నత బాధ్యత

26 ప్రశంసలు...

28 మా కథల టీచర్

29 కాలం మీ చేతుల్లోనే!

31 ముందుకు సాగిపో!

33 మారుతున్న కాలంలో మనుగడ సూత్రాలు

34 భగవద్గీత - సద్గుణ సుధ
అశాశ్వతమే శాశ్వత సత్యం

36 బొమ్మల కథ
అహాన్ని త్యజించిన రాజు

39 సౌమ్యమూర్తి


ఈ సంచికలోని రచయిత(త్రు)ల అభిప్రాయాలు వ్యక్తిగతమైనవి. సంపాదకులు గానీ, హైదరాబాద్ రామకృష్ణ మఠం గానీ వాటికి బాధ్యత వహించజాలరు. - సంపాదకులు

## శ్రీరామకృష్ణ ప్రభ చందాదారులకు విన్నపం

ప్రియ పాఠకులారా!

- 'శ్రీరామకృష్ణ ప్రభ' పత్రిక కవరు మీద చిరునామాకు పైన మీ చందా నంబరు, కుడి వైపున మీ చందా గడువు ముగిసే నెల ఉంటాయి. మీ చందా గడువు పూర్తయ్యే నెలకు ముందుగానే సొమ్మును చెల్లించి చందాను పునరుద్ధరించుకోండి.
- మీ ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలో తప్పనిసరిగా చందా నంబరు పేర్కొనాల్సిందిగా మనవి.
- మీ చిరునామా మారితే (పోస్టల్ పిన్‌కోడ్‌తో సహా) వెంటనే మాకు తెలియపరచి, సహకరించ మనవి.
- ప్రతీ నెల 26 లేదా 27వ తేదీల్లో పత్రిక పోస్ట్ అవుతుంది. మీకు పత్రిక 15వ తేదీ లోపుగా చేరనట్లయితే, వెంటనే మాకు తెలియజేయగలరు.

శ్రీరామకృష్ణ ప్రభ ద్వారా అవిచ్ఛిన్నంగా సేవలు అందించాలన్నదే మా ఆకాంక్ష. అందుకు మీ సహకారం కోరుతూ.... - సర్క్యులేషన్ మేనేజర్


**SRI RAMAKRISHNA PRABHA, RAMAKRISHNA MATH**
DOMALGUDA, HYDERABAD - 500 029. Andhra Pradesh
Phone No: 040- 27667799, 8801849494 E-mail : sriramakrishnaprabha@gmail.com



రామకృష్ణ మఠం తెలుగు ప్రచురణలు: ఈ-పుస్తకాలు,
'శ్రీరామకృష్ణ ప్రభ' ఈ-పత్రిక www.kinige.comపై లభించును.

# విఘ్నవిదూర వినాయక తాపహారణ

పవిత్రత, ప్రసన్నత, ప్రేమతత్త్వం, దయాగుణం, జ్ఞానశక్తి, తపశ్శక్తి, మాహాత్మ్యం – ఇవన్నీ 'భగ' అనే పదానికి అర్థం. కాబట్టి ఈ లక్షణాలున్నవారిని 'భగవంతుడు' అని అంటాం. యుగాలు మారినా, తరాలు తరలినా, శతాబ్దాలు మరలినా ఉత్తమ గుణాలున్న మహాత్ములు, మాహాత్మ్యం గల మహాపురుషులు జగద్వంద్యులై విలసిల్లుతారు, మానవాళి హృదయంలో శాశ్వత స్థానాన్ని ఏర్పరచుకొని పూజలందుకుంటారు.

లోకారాధ్యులైన మహాత్ములు పురాణకాలం నాటి వారు కావచ్చు, నవీన కాలానికి చెందినవారైనా కావచ్చు. భగవల్లక్షణా లున్న వారెవరైనా సదా, సర్వత్రా పూజనీయులే! విఘ్నాలను తొలగించే దైవంగా ప్రథమ పూజలు అందుకొంటున్న విఘ్నేశ్వరుడు పురాణకాలానికి చెందిన దైవమైతే, భారతజాతి ప్రతిష్ఠ పతనావస్థకు చేరుకొన్న తరుణంలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన ప్రథమ సన్న్యాసిగా కీర్తిశిఖ రాలందుకొన్న వివేకానంద నవయుగ వైతాళికుడు.



వినాయకుని సుందర రూపాన్ని వర్ణిస్తూ పిల్లలు ***'తుండము నేకదంతమును తోరపు బొజ్జయు వామహస్తమున్ మెండుగ మ్రోయు గజ్జెలను మెల్లని చూపులు మందహాసమున్ కొండొక గుజ్జురూపమున కోరిన విద్యలకెల్ల నొజ్జయై యుండెడి పార్వతీ తనయ ఓయి గణాధిప నీకు మ్రొక్కెదన్'*** అని పాడుతూ విద్యాప్రదాతను వేడుకుంటారు.

అలాగే విశ్వమత మహాసభల్లో పాల్గొన్న స్వామి వివేకానందను దర్శించిన అనిబిసెంట్ ఆయన ఠీవికి అబ్బురపడి స్వామీజీని ఇలా అభివర్ణించింది: "అతడు భానుతేజ ప్రభాసమానుడై ప్రజ్వ రిల్లుతున్నాడు. ఆయనలో మృగరాజ ధీరత్వం ప్రస్ఫుటమవుతోంది. అందరినీ సమ్మోహపరిచే ఠీవి, తీక్షణమైన వీక్షణాలు ఆయనవి. అమృత వాక్కులను జాలువార్చే పెదవులు ఆయనవి. ఆయన పోరాట పటిమ గల సన్న్యాసి. ప్రతిభాపాటవాలతో ప్రజలను చైతన్యవంతం చేయగల వ్యక్తిగా వివేకానంద భాసించారు".

**జనని... జన్మభూమి:** శ్రీరామకృష్ణులు, వినాయకుని మాతృభక్తిని ఇలా వివరించారు: "ఒకసారి పార్వతీదేవి ఆసీనురాలై ఉండగా వినాయకుడు, కుమారస్వామి వచ్చారు. కుమారులిద్దరికీ పార్వతీదేవి మెడలో ఉన్న రత్నాలహారాన్ని చూసి, దాన్ని పొందాలనే ఆశ కలిగింది. అప్పుడు ఆమె కుమారులిద్దరి ఉద్దేశాన్ని గ్రహించి వారితో 'కుమారులారా! మీలో ఎవరైతే ముందుగా ఈ భూమండలాన్ని చుట్టి వస్తారో వారికి నా మెడలోని రత్నాలహారాన్ని బహుమతిగా ఇస్తాను' అని చెప్పింది. తల్లి చెప్పిన మాట విన్న వెంటనే ప్రపంచాన్ని చుట్టిరావడానికి కుమారస్వామి తన నెమలి వాహనాన్ని ఎక్కి బయలుదేరాడు.

వినాయకుడు మాత్రం 'బ్రహ్మాండాలన్నీ తన తల్లి పార్వతీదేవిలోనే ఇమిడి ఉన్నాయనీ, ఆ బ్రహ్మాండ నాయకికి ప్రదక్షిణ చేస్తే ప్రపంచమంతా ప్రదక్షిణ చేసినట్లే' అని భావించి, పార్వతీదేవికి ప్రదక్షిణ చేసి పాదాభివందనాలు అర్పించాడు.

తనయుడి భక్తి విశ్వాసాలకు మెచ్చి పార్వతీదేవి తన మెడలోని రత్నాలహారాన్ని వినాయకుడికి బహుమతిగా ఇచ్చింది. ఇంతలో నెమలి వాహనంపై విశ్వమంతటా పరిభ్రమించి వచ్చిన కుమార స్వామికి తల్లి పెట్టిన పరీక్షలోని అంతరార్థం అవగతమైంది."

స్వామి వివేకానంద నిర్వికల్ప సమాధి అనుభూతులనూ, స్వీయముక్తినీ త్యజించి భారతజాతి ఉద్ధరణ కోసం, భారతదేశ స్థితిగతులను తెలుసుకోవడం కోసం దేశమంతా పర్యటించారు.

వినాయకుడు తల్లి పార్వతీదేవికి ప్రదక్షిణ చేసి తల్లి పట్ల తన భక్తి విశ్వాసాలను ప్రదర్శించాడు. అలాగే వివేకానంద భారతదేశమంతా పర్యటించి (భారతమాతకు ప్రదక్షిణ చేసి) తన మాతృదేశభక్తిని చాటారు. పార్వతీదేవి వినాయకుని మాతృభక్తికి మెచ్చి తన మెడలోని రత్నాలహారాన్ని కానుకగా ఇస్తే, స్వామీజీ మాతృదేశభక్తికి ప్రీతి చెంది రత్నగర్భ అయిన భారతమాత తన హృదయస్థానంలో సుస్థిర స్థానాన్నిచ్చింది.

స్వామీజీ భారతదేశంతో ఎంతగా తాదాత్మ్యం చెందారో తెలియజేస్తూ సోదరి నివేదిత, 'వివేకానందే భారతదేశం! భారతదేశమే వివేకానంద! భారతదేశం ఆయన ఆత్మ. ఆయనే భారతదేశం అయ్యారు' అని కీర్తించారు. స్వామీజీయే స్వయంగా 'నేను సాంద్రీకృత భారతం' అని తనను తాను అభివర్ణించుకున్నారు. దీన్నిబట్టి స్వామీజీ దేశభక్తి ఎంత మహోన్నతమైందో అర్థం చేసుకోవచ్చు.

వినాయకుడు మాతృభక్తినీ, వివేకానంద దేశభక్తినీ ప్రదర్శించి, '**జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి**– జనని,

# వివేకానంద



జన్మభూమి స్వర్గం కన్నా మిన్న' అన్న మహోన్నత సత్యాన్ని ఆచరణాత్మకం చేసి లోకారాధ్యులయ్యారు.

**దివ్యపురుషుల ధీశక్తి:** పంచమ వేదంగా ప్రసిద్ధి చెందిన మహాభారతాన్ని గ్రంథస్థం చేయడానికి వ్యాసమహర్షి, వినాయకుడి సహాయాన్ని అర్థించాడు. అందుకు వినాయకుడు సమ్మతించాడు. 'నేను చెప్పిన విషయాన్ని మరోసారి అడగకుండా నిరాఘాటంగా వ్రాయాలి' అని వ్యాసుడు షరతు పెట్టాడు. అందుకు వినాయకుడు సమ్మతిస్తూనే, 'నేను నిరాటంకంగా వ్రాస్తాను కానీ మీరు ఎక్కడా ఆపకుండా చెప్పాలి' అని వ్యాసుడికి కూడా ఓ షరతు పెట్టాడు. 'మరి, నేను చెప్పిన దాన్ని అర్థం చేసుకొని వ్రాయాలి సుమా!' అని వ్యాసుడు కూడా ఇంకో షరతు పెట్టాడు. అందుకు వినాయకుడు అంగీకరించాడు. వ్యాస భగవానుడు ధారా ప్రవాహంగా భారత గాథను చెబుతూ ఉంటే, దాన్ని అర్థం చేసుకొని లిఖించిన వినాయకుని ధీశక్తి అనంతం, అనిర్వచనీయం.

స్వామి వివేకానంద అద్భుత ఏకాగ్రతాశక్తి గురించి కూడా ఎన్నో ఆసక్తికరమైన సంఘటనలు ఉన్నాయి. అందులో రెండింటిని తెలుసుకుందాం.

స్వామీజీ గదిలో 'ఎన్‌సైక్లోపెడియా ఆఫ్ బ్రిటానికా' సంపుటాలను చూసిన ఒక శిష్యుడు 'ఇవన్నీ చదవడానికి ఒక జీవిత కాలం సరిపోదు' అని అన్నాడు. అప్పుడు స్వామీజీ 'నేను పది సంపుటాలు చదివాను. వాటిలో నీకు ఇష్టమొచ్చిన ప్రశ్నను అడుగు' అని అన్నారు. ఆ శిష్యుడు అడిగిన ప్రశ్నలన్నింటికీ స్వామీజీ సరైన సమాధానమిచ్చారు. దాంతో, స్వామీజీ మేధాశక్తికి అతడు ఆశ్చర్యపోయాడు.

అలాగే ఒకసారి ఓ పాశ్చాత్య శిష్యుడు గోల్ఫ్ ఆట ఆడుతుండడం చూసి, ఆ ఆట గురించి వివరాలు అడిగారు స్వామీజీ. అతడు 'కర్రతో బంతిని దూరంగా ఉన్న రంధ్రంలో పడేలా కొట్టాలి. ఈ ఆటలో ఎంతో నైపుణ్యం ఉన్నవారు కూడా ఎన్నోసార్లు ప్రయత్నిస్తేగాని బంతిని రంధ్రంలో పడేలా కొట్టలేరు' అని అన్నాడు. అప్పుడు స్వామీజీ, 'నేను ఒక్క ప్రయత్నంలోనే బంతి రంధ్రంలో పడేలా కొడతాను' అని అన్నారు. అందుకు ఆ శిష్యుడు 'అలాచేస్తే మీకు పది డాలర్లు ఇస్తాన'ని చెప్పాడు.

స్వామీజీ కర్రను చేత పట్టుకుని ఏకాగ్రతతో రంధ్రాన్ని చూస్తూ బంతిని కొట్టారు. బంతి సరిగ్గా రంధ్రంలో వెళ్ళి పడింది. అందరూ ఆశ్చర్యంతో 'స్వామీజీ! ఈ ఆట గురించి ఏమీ తెలియని మీకు మొదటి ప్రయత్నంలోనే ఇది ఎలా సాధ్యమైంది?' అని ప్రశ్నించారు. 'మానసిక ఏకాగ్రతే అందుకు కారణం' అని అన్నారు స్వామీజీ.

విద్యలోనైనా, క్రీడల్లోనైనా, మరే రంగంలోనైనా నైపుణ్యాన్ని ప్రదర్శించాలంటే ఏకాగ్రత ముఖ్యమని నిరూపించారు స్వామీజీ. అందుకే 'విద్యల సారం ఏకాగ్రతే' అని ఆయన అన్నారు. ప్రొఫెసర్ విలియం హేస్టీ, స్వామీజీ మేధాశక్తిని శ్లాఘిస్తూ, 'నరేంద్రనాథ్ మహామేధావి. నేను జర్మనీ లాంటి ఎన్నో దేశాలను సందర్శించాను. కానీ నరేంద్రుని లాంటి ప్రతిభ గల వ్యక్తి ఒక్కరు కూడా తారసపడలేదు' అని అన్నారు.

**గణరాజు... యతిరాజు:** నిజమైన నాయకుడికి కార్యదక్షత, ధీశక్తితో పాటు పవిత్రత, ప్రసన్నత, సహనం, దయాగుణం మొదలైన లక్షణాలుండాలి.

**శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ ।**
**ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే ॥**

'తెల్లని వస్త్రాలను ధరించేవాడు (పవిత్రతా స్వరూపుడు), శశివర్ణం (నిర్మలాకారుడు), ప్రసన్న వదనం కలవాడు (శాంత స్వరూపుడు), విఘ్నాలను తొలగించే (దయార్ద్ర హృదయుడు) వినాయకుణ్ణి ధ్యానిస్తున్నాను' అని ప్రార్థిస్తాం. వినాయకుడిలో ఈ దివ్యగుణాలన్నీ ఉండడం వల్ల పరమేశ్వరుడు అతణ్ణి గణాలకు నాయకుడిగా నియమించాడు. అందుకే వినాయకుణ్ణి గణనాయక, గణాధిప, గణనాథ, గణరాజ అని సంబోధిస్తాం.

దీన జనుల తాపాలను హరించే యతిరాజైన వివేకానందను

**నమః శ్రీ యతిరాజాయ వివేకానంద సూరయే ।**
**సచ్చిత్ సుఖస్వరూపాయ స్వామినే తాపహారిణే ॥**

'మహర్షి వివేకానందా! సచ్చిదానంద స్వరూపా! తాపాలను హరించే యతిరాజా! నీకు వందనాలు!' అని ప్రార్థిస్తాం.

స్వామీజీలో నిజమైన నాయకుడి లక్షణాలన్నీ ఉండడం వల్లనే శ్రీరామకృష్ణులు మహాసమాధికి ముందు నరేంద్రుణ్ణి పిలిచి 'చూడు నరేన్! నువ్వు బుద్ధిశాలివీ, ప్రతిభావంతుడివి. అందువల్ల వీరందరి (మిగతా శిష్యుల) బాధ్యతను నీకు అప్పగిస్తున్నాను. నువ్వు వారిని ప్రేమతో ముందుండి నడిపించు' అని చెప్పారు. ఆ విధంగా శ్రీరామకృష్ణులే, స్వామీజీని భవిష్యత్తులో ఆవిర్భవించబోయే రామకృష్ణ సంఘానికి నాయకునిగా నియమించారు.

విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుణ్ణీ, తాపాలను హరించే వివేకానందుణ్ణీ పూజిద్దాం. మనలో కూడా పవిత్రత, ప్రసన్నత, ధీశక్తి, కార్యదక్షతలు పెంపొందేలా ఆశీర్వదించాల్సిందిగా ఆ దివ్యపురుషులను ప్రార్థిద్దాం. ❖

**ప్రేమ చాలా దుస్సాధ్యమైన ద్వారాలను తెరుస్తుంది; జగద్రహస్యాలన్నిటికీ ప్రేమ సింహద్వారం. కాబట్టి దేశభక్తులు కాగోరే మహాత్ములారా! ముందు సానుభూతిని అలవరుచుకోండి.** - స్వామి వివేకానంద

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/kbook.php?id=2093](http://kinige.com/kbook.php?id=2093)**

* * *